అలరించిన సినీ సంగీత విభావరి

శోభన్ మ్యూజిక్ ఫీస్ట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి కళా భారతి వేదికపై నిర్వహించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి విశేషంగా అలరించింది. రేణుక, ఇందు నయన, గిరిజ, లలిత, సత్య, దీప్తి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, సంతోష్, డాక్టర్ రాజ్, శ్రీకాంత్, సంపత్, సుభాష్ చంద్రలు ఆలపించిన మధురగీతాలు రం జింప చేశాయి. సినీ దర్శకుడు రామ్ అబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొని శోభన్ మ్యూజిక్ ఫీస్ట్ సంస్థ లోగోను ఆవిష్కరించగా నిర్వాహకులు శోభన్‌బాబు, జ్యోతి ర్మయి పాల్గొన్నారు. – ముషీరాబాద్, నవంబర్ 18

రంజింప చేసిన అన్నమాచార్య సంకీర్తనాలాపన

సంకీర్తనారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనాలాపన శ్రోతలను రంజింప చేసింది. సంస్థ నిర్వాహకురాలు మామిడాల శ్రీదేవి ఆధ్వర్యంలో గాయనీ గాయకులు గోవిందరావు, నాగమణి, సరోజ, అన్నపూర్ణ, లక్ష్మీదేవి, రమాదేవి, లక్ష్మి, విజయలక్ష్మి, మంజుల, రాజమణి, భ్రమరాంబిక, రాజ్యం, కరుణ ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు భక్తిసాగరంలో ముంచెత్తాయి. అనంతరం భక్తి గీతాల ఆల్బం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. – ముషీరాబాద్, నవంబర్ 18

'పరంపర' పుస్తకావిష్కరణ

తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో రచయిత శిరంశెట్టి కాంతారావు రచించిన 'పరంపర' పుస్తకావిష్కరణ సభ శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రొఫెసర్ ఎస్.రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు సంగిశెట్టి శ్రీనివాస్, జ్వలిత, మండవ సుబ్బారావు, డాక్టర్ వి.శంకర్, దుండె మల్లేశం, లక్ష్మణ్, బోళ్ల ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. – చిక్కడపల్లి, నవంబర్18

సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

కవాడిగూడ, నవంబర్ 18: సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు సత్యేంద్ర ప్రతాప్ సింగ్ సూచించారు. ఈ మేరకు శనివారం కవాడిగూడ డివిజన్‌లోని దోమలగూలో గల ఏవీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యేంద్ర ప్రతాప్ సింగ్, ముషీరాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. లక్ష్మీనారాయణ, పరిశీలకులు తిప్పర్తి యాదయ్యలు హాజరయ్యారు.

విద్యార్థుల భవిష్యత్ వారి అంకిత భావంపై ఆధారపడి టుంటుంది

చిక్కడపల్లి, నవంబర్18 : విద్యార్థుల భవితవ్యం వారి అంకిత భావం పై ఆధారపడి ఉంటుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరెపల్లి నంద తెలిపారు. చిక్కడపల్లిలోని పెండెకంటి న్యాయ కళాశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు శనివారం ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, కార్పొరేటర్ గవర్‌నెన్స్, మర్జర్స్, ప్రత్యామ్నాయ వివాదాలు పరిష్కారాలు తదితర అంశాలను గురించి వివరించారు. ఉస్మానియ విశ్వవిద్యాలయం న్యాయ విభాగాధిపతి, ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజ పురోగతికి చట్టాల సవరణ అత్యవసరమని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ అరవింద్, డాక్టర్ ఎ.వి. నరసింహారావు, వాసవి విద్యాసంస్థల కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, సభ్యులు వివిధ రంగాల నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారం ప్రభుత్వ ఘనతే

● బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

ముషీరాబాద్, నవంబర్ 18: ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ కోరారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ముషీరాబాద్ డివిజన్‌లోని పఠాన్‌బస్తీ, ఏక్‌మినార్ మసీదు, భరత్‌నగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్‌లు ఐదు వేలకు పెంపు, ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా, ఆరోగ్య శ్రీ రూ.15 లక్షలకు పెంపు, మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, అగ్రవర్ణ పేదలకు హాస్టళ్లు, గృహలక్ష్మి, కల్యాణ లక్ష్మి కొనసాగింపు వంటి పథకాలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ, టీ సోమసుందర్, నర్సింగ్ ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

ముఠా గోపాల్‌కు దళిత, ముదిరాజ్‌ల మద్దతు

బీఆర్ఎస్ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్‌ను గజమాలతో సత్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కవాడిగూడ, నవంబర్ 18: రాష్ట్ర వ్యాప్తంగా దళితుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో ముషీరాబాద్ నియోజక వర్గం దళిత సంఘం ఆధ్వర్యంలో ముఠా గోపాల్‌కు మద్దతునిస్తూ నిర్వహించిన సమావేశానికి భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించగా ముఠా గోపాల్ హాజరై మాట్లాడారు. దళితులు ఆర్థికంగా బలపడే విధంగా దళిత బంధు పథకం పేరిట రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారని అన్నారు. అదే విధంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో దళితులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్‌ను షాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్‌ను, ముఠా జైసింహలను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, దళిత సంఘం నాయకులు సిరిగిరి శ్యామ్, వివేక్, కల్వగోపి, శ్యామ్ సుందర్, జీవై గిరి, సాయి, సదా, రాంచందర్, గజ్జల సూర్యనారాయణ, ఎర్రం శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ముదిరాజ్ సంఘం మద్దతు..

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముషీరాబాద్ అందారా ఫంక్షన్ హాల్‌లో శనివారం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. ఈ సభలో ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ ముదిరాజ్ సంఘం చైర్మన్ డి. శివ ముదిరాజ్, అధ్యక్షుడు సదా ముదిరాజ్, ముఖ్య సలహాదారులు రామకృష్ణ, కృష్ణ, ముత్యాలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లిలో ప్రచారం ..

ముషీరాబాద్/ చిక్కడపల్లి, నవంబర్18 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శనివారం రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, అభ్యర్థి ముఠా గోపాల్ చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. పార్టీ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. మోజస్, దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో డివిజన్ ఇన్‌చార్జులు శివముదిరాజ్, భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు బబ్లూ, తెలంగాణ హౌస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్ రావు, ఎం. ఎంవి. జనార్దన్, టెంపుల్ జనార్దన్, ఎం.మురళి, నాగభూషణం, శైలాజ మోహన్, ఆర్. జైదేవ్, కల్యాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో ప్రచారం..

గాంధీనగర్ డివిజన్‌లోని ఎన్నికల ప్రచారానికి మంచి స్పందన వస్తోంది. శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్‌కు మద్దతుగా డివిజన్‌లోని పలు బస్తీ కాలనీల్లో ప్రచారం చేశారు.పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, ముఠా నరేశ్, ఉపాధ్యక్షుడు ఎస్టీ ప్రేమ్, శ్రీనివాస్ యాదవ్,డివిజన్ ఇన్‌చార్జీలు అజయ్‌ముదిరాజ్, బొట్టు శ్రీను, శ్రీనివాస్‌గుప్తా, శ్రీధర్‌రెడ్డి, గడ్డమీది శ్రీనివాస్,రవిశంకర్ గుప్తా, ముఠా శివాసింహ, జీవై గిరి, మిద్దే సురేశ్, భాస్కర్, దేవయ్య, హన్మంతు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లిలో ప్రచారం చేస్తున్న డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.మోజస్, దామోదర్‌రెడ్డి తదితరులు

గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున రాకేశ్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ

రాంనగర్‌లో.. రాంనగర్ డివిజన్ హరినగర్, మేదరబస్తీలలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్, జెమినీ కాలనీలో బీఆర్ఎస్ నేత పుట్ట లక్ష్మణ్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా అడిక్‌మెట్ డివిజన్‌లోని పలు బస్తీల్లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జీలు ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, నాయకులు కె.సురేందర్, రవియాదవ్, నేత శ్రీనివాస్, మహ్మద్ ఖదీర్, అనూరాధ, ప్రేమలతారెడ్డి, జెల్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులపాటి మోజస్

జెమినీ కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నేత పుట్ట లక్ష్మణ్